నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం | 02 ఆగస్టు 2024 | పేజీలు 8

## ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు ఎస్పీ కృష్ణకాంత్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం పొదలకూరు రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కోవూరు నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రముఖ పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్ వద్ద సెలవు దినాల్లో అదనపు భద్రతపై చర్చించారు. కోవూరులో మహిళల సంరక్షణపై తక్షణమే స్పందించేలా కింది స్థాయి పోలీసు అధికారులను ఆదేశించాలని కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని కోరారు. ఎస్పీని కలిసినవారిలో టీడీపీ నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

## ప్రజలు అర్థం చేసుకుని.. కొంత సమయం ఇవ్వండి

- 15న అన్నక్యాంటీన్లు పున:ప్రారంభం

- వైసీపీ హయాంలో సర్వం గాడితప్పిన పాలనను.. ప్రజా ప్రభుత్వం టీడీపీ వచ్చాక సరి చేస్తుంది
- అన్ని శాఖల్లో అప్పులు మిగిల్చింది వైసీపీ ప్రభుత్వం
- దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల నుండి రూ.15 వేల వం కు పింఛన్ ఇస్తున్నాం
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఆదాయ వనరులు పెరగాలి
- మ్యాచింగ్ ఫండ్ ఇవ్వక పోవడంతో కేంద్ర నిధులు మురిగిపోయాయి
- వైసీపీ అసమర్థ పాలనపై మంత్రి ఘాటు విమర్శలు

- ప్రజలు కట్టిన పన్నులన్నింటినీ వైసీపీ ప్రభుత్వం వాడేసింది



రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

ఆంధ్ర రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా గాడి తప్పిన పరిపాలనను సరైన మార్గంలో పెట్టేందుకు టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు కొంత సమయం ఇవ్వాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడారు. ఏ సమస్య ఉన్న తనను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. పెన్షన్ దారులను పేరుపేరునా పలకరిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న 4000 రూపాయల పెన్షన్ను వృద్ధులకు, 6000 రూపాయల పింఛన్‌ను దివ్యాంగులకు అందజేశారు. జిల్లా



పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి 48వ డివిజ న్లోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును మంత్రి నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడి యాతో మాట్లాడుతూ.. తనదైన శైలిలో వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనపై ఘాటుగా విమర్శించారు. గత -మిగతా 3లో

## వరికుంటపాడులో దొంగలు హల్‌చల్ !

- వరుస చోరీలతో ప్రజల బిక్కుబిక్కురి
- పోలీసులకు సవాల్‌గా మారిన చోరీలు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాకు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న వరికుంటపాడు మండలం కేంద్రంలో గత నెల రోజుల నుంచి దొంగలు హల్‌చల్ కొనసాగిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని పలు ఇళ్లల్లో అర్ధరాత్రి 12 గంటల సమయంలో రోజు మార్చి రోజు చోరీలు జరుగుతున్నాయి. గత నెల రోజుల నుంచి వరికుంటపాడు పంచాయతీ పరిధిలో దొంగలు తిరుగుతున్నారని సమాచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.



అదే తరుణంలో మొదటిసారిగా కనియంపాడు పంచాయతీ పరిధిలో ఉన్న ఏసీ గూడెంలో ఉన్న కరెంటు ట్రాన్స్‌ఫార్మంలో ఉన్న ఆయిల్‌ని తీసివేసి బుషింగ్ రాడ్లను తీసుకుని వెళ్లారు. ఈ సంఘటన జరిగిన కొద్ది రోజులకే ఏసీ గూడెంలో పొగాకు రైతులకు సంబంధించి రూ.12 లక్షల విలువ చేసే 33 పొగాకు చెక్కులను అపహరణకు గురయ్యాయి. పంచాయతీ పరిధిలో ఉన్న నాగర్పుమాలయంలో హుండీ లోని నగదు, బైకు, పలు ఇళ్లల్లో నగదు, బైకులు వరసగా చోరీకి గురయ్యాయి. ఇలా వరికుంటపాడు పంచాయతీ పరిధిలో వరుస చోరీలతో ప్రజల బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. సంబంధిత పోలీసులు -మిగతా 2లో

## నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు


2లో

- కక్ష్య సాధింపులు వద్దు..
- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లి హరిజనవాడలో సుమారు రూ.30 లక్షల నిధులతో పలు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

## ‘క్లీన్ కోవూరు’ నా లక్ష్యం

- కోవూరులో మురుగు కాలువల పూడికతీత పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే
- సొంత నిధులతో ప్రొక్లెయిన్ ఏర్పాటు
- గత ప్రభుత్వ హయాంలో ప్రొక్లెన్లు ఇసుక, గ్రావెల్ కొల్ల గొట్టడానికి ఉపయోగించేవాళ్లు
- ఇప్పుడు ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం
- మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

3లో..



మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ‘క్లీన్ కోవూరు’ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. - కోవూరు, మేజర్‌న్యూస్ :

## వైఎస్ జగన్‌ను కలిసిన మేకపాటి విక్రంరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆయన కుమారుడు మేకపాటి అభినవ్ రెడ్డిలు తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో రాబోయే రోజుల్లో తమ నియోజకవర్గాల పరిధిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి, పార్టీ విషయాల గురించి చర్చించారు. రానున్న రోజుల్లో వైసీపీ మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఏ కార్యకర్త అధైర్యపడకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైఎస్ జగన్‌కు తెలియచేశారు.

# రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే.. ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరిగితేనే ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని పొర్లుకట్ట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్ను నెలకు నాలుగు వేల చొప్పున అందిస్తున్నామన్నారు. పేద ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం వంటి వెనుకబడిన ప్రాంతంలో కియా మోటార్స్ ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజల అభివృద్ధికి దోహదం చేసిందన్నారు. రాష్ట్రం లో సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధి సాధనే ముఖ్యమంత్రి లక్ష్యమ న్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ ఫండ్‌ను మంజూరు చేయక పోవడంతో అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు వృథా అయ్యాయ న్నారు. ఈ విధమైన తప్పులను సరిదిద్ది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అదే విధంగా పేద ప్రజల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15 నుండి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ పొర్లు కట్ట ప్రాంతంలో కలియతిరిగి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీజీ టీకాతో టీబీ నిర్మూలన - జిల్లాలో జోరుగా బీసీజీ వ్యాక్సినేషన్



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** బీసీజీ టీకా వేయించుకోండి టీబీ వ్యాధి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి అని బీసీజీ వ్యాక్సినేషన్ అబ్జర్వర్, స్టేట్ పీఎంపి కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమారి సూచించారు. ఈ మేరకు గురువారం జిల్లాలో పలు ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది బీసీజీ టీకాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బీసీజీ వ్యాక్సినేషన్ అబ్జర్వర్, స్టేట్ పీఎంపి కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ కుమారి తనిఖీ చేశారు. జిల్లాలో అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్టేట్ అబ్జర్వర్, స్టేట్ పిపిఎం కోఆర్డినేటర్ అరుణ్ కుమారి, డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్ అండ్ టిబి ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదరవల్లి ఆధ్వర్యంలో జిల్లాలో మల్లికార్జున పురం, చాకలి వీధి, రైతు బజార్ రోడ్డు, అల్లిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగింది, ఈ పరిశీలనలో లో భాగంగా ఎవరైతే ఆరు క్రైటీరియాలకు ఎలిజిబిలిటీ ఉంటారో వారందరూ కూడా తప్పనిసరిగా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ డాక్టర్ బివి సుబ్బయ్య, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తిరుపతయ్య, విజయ్, శ్రావణ్, హరీష్, మధు, స్థానిక మహిళ ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు టీబి నివారణ సిబ్బంది, అర్బన్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు

## కక్ష్య సాధింపులు వద్దు.. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లి హరిజనవాడలో సుమారు 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్యలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 23వ డివిజన్‌లో అతిపెద్ద భారీ మెజారిటీ ఇచ్చారని, ఈ డివిజన్‌లో వైసీపీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 2 వేలు మెజారిటీ వస్తుందని ఉత్తర కుమార ప్రగల్బాలు పలికారని, కానీ ఒక్క పోలింగ్ బూత్‌లో కూడా వైసీపీకి మెజారిటీ రాలేదన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లలో టీడీపీకి మెజారిటీ వచ్చిందన్నారు. ప్రజలు మన మీద చాలా నమ్మకం పెట్టుకున్నారని, పది మందికి మేలు చేసే పనులకు శ్రీకారం చుడదామన్నారు. మన కోసం కష్టాల్లో పని చేసిన నాయకుల, కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ఒకవారం రోజులుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఒక జాతరను తలపిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. 23వ డివిజన్ చాలా పెద్ద డివిజన్ అని, ఈ డివిజన్‌లో కాలనీలు చాలా ఎక్కువగా ఉన్నాయని, పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని, ఈ ప్రాంతంలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు ఏ ఒక్క నాయకుడు పాల్పడినా తాను సహించనన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కనపర్తి గంగాధర్, టీడీపీ నాయకులు మేకల మధు, నన్నం శ్రీనివాసులు, పామూరు సుధాకర్ రెడ్డి, నెల్లిపూడి సుధాకర్, సుబ్బారావు, మల్లికార్జున, నగళ్ల బాబుజీ, సికారి భాస్కర్, రమణయ్య, పులి మహేష్, రమణయ్య, రామకృష్ణ, పనబాక భూలక్ష్మి, మమతారెడ్డి, బాబు నాయుడు, రామకృష్ణ, శివ, కత్తి హరి, చంద్ర, మాధవి, రామచంద్రయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రబ్బాని, సాజిద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరికుంటపాడులో దొంగలు హల్‌చల్

*(మొదటి పేజీ తరువాయి)*

సరిగా గస్తీల నిర్వహించకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిం దని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి ప్రధాన జాతీయ రహదారి ఉండడంతో ఎక్కువ వాహనాల ద్వారా పక్క పట్టణాల నుంచి ఈ దొంగలు వచ్చే దానికి ఎక్కువగా ఆస్కారం కనిపిస్తుంది. జాతీయ రహదారిపై టీ-అంగళ్లు, కూల్‌డ్రింక్ షాపులు ఉండడం చేత ఆ షాపుల వద్దకు వచ్చి, పక్కా సమాచారం తెలుసుకుని ఈ చోరీలకు పాలపడుతున్నారా.. లేనిపక్షంలో మండలంలోని ఎవరైనా ఆకతాయి ఈ పని చేస్తున్నారనేది కూడా చర్చి కొనసాగుతుంది. ఏదిఏమైనా సంబంధిత పోలీస్ అధికారులు మరో చోరీలు జరగక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు. పంచాయతీలోని వరుస చోరీలకు పోలీసులు అడ్డుకట్ట వేస్తారా ? వారిని పసిగట్టడంలో విఫలం చెందుతారా ? వేచి చూడాల్సిందే..!

## విద్యా కమిటీ ఎన్నిక



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికకు ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని 58 ప్రభుత్వ పాఠశాలలకు నోటిఫికేషన్ ఎంఈఓ 2 రమణయ్య విడుదల చేశారు. ఎన్నికలలో భాగంగా ఆయా పాఠశాల నోటీస్ బోర్డ్‌లో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తరగతి వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈనెల 8న ఎన్నికల నిర్వహిస్తున్నామన్నారు. వరికుంటపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల నోటీసు బోర్డులో ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్యఅన్నారు. ఎన్నికల కోసం గ్రామాలలో పోటీ వాతావరణం నెలకొంది.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా వరికుంటపాడు మండలంలో తూర్పు రొంపి దొడ్ల పంచాయతీలో గురువారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మాజీ మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ, సీనియర్ నాయకులు కూండ్ల నరసింహారావు, మల్లంపాటి కొండప నాయుడు, జగన్నాథం, దిలీప్, పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణ, సచివాలయ సిబ్బంది కలిసి 5 గంటలకే పింఛన్‌లు పంపిణీ చేశారు. ఆంధ్ర రాష్ట్రం లో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, దివ్యాంగులతో పాటు ఇతర పింఛన్లను పంపిణీ చేశామన్నారు.

## సోమశిలలో ఆలస్యంగా వెలుగు చూసిన చోరీయత్నం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంత సాగరం మండలం సోమశిల గ్రామంలో గురువారం మరో చోరీయత్నం సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇటీవల చేపల వ్యాపారి గదిలో చోరీ జరిగి నగదు అపహరణకు గురైన విషయం తెలిసిందే. అయితే దానికి అతి సమీ పంలో ఉన్న మరో చేపల వ్యాపారి గదిలో ఇలాంటి సంఘటన బయట పడింది. అయితే ఆ గదిలో ఎటువంటి నగదు లేకపోవడం గమనార్హం. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలనలు చేశారు. గతంలో జరిగిన చోరీకి మరుసటి రోజే దుండగులు దొంగతనానికి అదే తరహాలో పాల్పడటం విస్మయానికి గురి చేస్తోంది. కేవలం రెండు రోజుల వ్యవధిలో అదే ప్రాంతంలో అదే తరహాలో చోరీయత్నం జరగడం పోలీసులకే ముష్కరులు సవాలు విసిరినట్లు అయింది. ఈ విషయంపై వ్యాపారి జిలాని భాష వద్ద ఆరా తీయగా. గతంలో పెంచలయ్య చేపల దుకాణంలో చోరీ జరిగిన తర్వాత తాను తన గదిని పరిశీలించాలని తెలిపారు. అయితే ఆరోజు తన దుకాణంలో ఎటువంటి చోరీయత్న సంఘటన జరగలేదని తెలిపారు. తాను సొంత పనుల నిమిత్తం వేరే ఊరు వెళ్లానని వేరే పని నిమిత్తం తన మనిషి గురువారం గది తాళాలు తీసి చూడగా సంఘటన జరిగిన విషయాన్ని గుర్తించామని తెలిపారు. వెంట వెంటనే ఈ తరహా చర్యలు జరగడం పట్ల స్థానికంగా పలు అనుమానాలు రేగుతున్నాయి. ఎవరో బాగా అక్కడ పరిస్థితులు, వ్యాపారస్తుల కదలికలపై నిఘా ఉంచే చేస్తున్నట్లు అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఓ ప్రక్క సోమశిల ఎస్సై ఇలాంటి చర్యలు జరగకుండా వ్యాపారస్తులకు అవగాహనలు, సూచనలు చేస్తూ.. పక్కా విచారణ చేపడుతున్న లెక్కలేనట్లు మళ్లీ చోరీయత్నం వెలుగు చూడటం ప్రస్తుతం గ్రామంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

# కార్పొరేషన్‌లో తీవ్ర ఉద్రిక్తత





- కోటంరెడ్డి అనుచరులు, కార్పొరేటర్ లను అడ్డుకున్న నాలుగవ పట్టణ సీఐ అల్తాఫ్ హుస్సేన్
- సీఐ వైఖరిపై నిలదీసిన కోటంరెడ్డి
- పోలీసులు.. కోటంరెడ్డి అనుచరుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్దానం
- సర్ది చెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకుని వచ్చిన డీఎస్పీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర కార్పొరేషన్‌లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో గురువారం పెండింగ్ భవన నిర్మాణాల సమస్యలపై జరిగిన సమావేశం తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితోపాటు పలువురు కార్పొరేటర్లు,ఆయన అనుచరులు లోనికి వెళుతుండగా అక్కడ విధుల్లో ఉన్న నాలుగవ పట్టణ సీఐ అల్తాఫ్ హుస్సేన్ కోటంరెడ్డి అనుచరులు కార్పొరేటర్లను నిలిపివేసి అనుమతి లేదంటూ మాట్లాడటంతో ఒక్కసారిగా ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. కార్పొరేటర్లు, ఇతర అనుచరులు తమ సమస్యలు చెప్పుకునేందుకు వస్తే సమావేశం మందిరంలోకి రాకుండా ఎలా అడ్డుకుంటారంటూ కోటంరెడ్డి పోలీస్ అధికారులను నిలదీశారు. ఓ దశలో సమావేశ మందిరంలో పరిస్థితి చేయి జారిపోయే పరిస్థితి. పోలీసులు, కోటంరెడ్డి అనుచరుల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం సాగింది. నగర డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడికి చేరుకొని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు టిడిపి ముఖ్య నేతలకు సర్ది చెప్పారు. సిఐ అల్తాఫ్ హుస్సేన్ దురుసు ప్రవర్తనపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మంత్రి నారాయణ కమిషనర్ సూర్యతేజ దృష్టికి తీసుకువెళ్లడంతో వారు సిఐపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సోమశిలను తాకిన కృష్ణా జలాలు

- 2700 క్యూసెక్కుల నీటి చేరిక
- మరింత వరద వచ్చే అవకాశం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయానికి శ్రీశైలం కృష్ణా జలాలు ఎట్టకేలకు గురువారం సాయంత్రానికి వచ్చి చేరాయి. శ్రీశైలం ప్రాజెక్టులో శరవేగంగా నీటి మట్టం పెరుగుతూ ఉండటం,100 టీఎంసీల నీటి నిల్వకు చేరువవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడం తెలిసిందే. ఆ జలాలు జలాశయ ఎగువ ప్రాంతాల్లోని పలు రిజర్వాయర్లను నింపుతూ వస్తోంది.కృష్ణా జలాలు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తొలుత చేరుకొని, అక్కడ నుండి పలు సబ్ చానళ్లు ద్వారా కెసి కెనాల్‌కు, గండికోట రిజర్వాయర్‌కు, రాజోలు మీదుగా ఆది నిమ్మాయిపల్లి గుండా సోమశిలకు చేరుకునే పరిస్థితి ఉంది. భాగంగా గురువారం సాయంత్రానికి సోమశిల జలాశయానికి 2700 క్యూసెక్కుల వరద వచ్చి చేరింది.ఉదయం ఆదినిమ్మాయిపల్లి వద్ద నాలుగువేల క్యూసుక్కులకు పైగా వరద జలాలు జలాశయం దిశగా పయనమయ్యాయి.ఈ వరద శుక్రవారం ఉదయానికి సోమశిలకు చేరే అవకాశాలు ఉన్నాయి. వరద ప్రవాహం, తాకిడి ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మరింతగా జలాశయానికి వచ్చే అవకాశాలను అధికారులు అంచనా వేస్తున్నారు. సోమశిల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోనూ మేఘావృతం అయిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. గురువారం రాత్రి ప్రాజెక్టు పరిసరాలు ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. ఇలా ఎన్నడూ లేనివిధంగా ఈసారి సోమశిలకు వరద సీజన్ కంటే ముందుగానే కృష్ణా జలాలు ప్రాజెక్టుకు వచ్చి చేరడంపై జిల్లా రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.పరిస్థితి ఇలానే కొనసాగితే సోమశిల ప్రాజెక్టులో నీటినిల్వ ఆశాజనకంగా పెరిగే అవకాశం కనిపిస్తున్నాయి.

# ‘క్లీన్ కోవూరు’ నా లక్ష్యం

**కోవూరు, మేజర్‌న్యూస్ :** మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ‘క్లీన్ కోవూరు’ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కోవూరు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా మారుస్తానన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో మురుగు కాలువలలో పూడిక తీత పనులకై రూ.30 లక్షల సొంత నిధులతో ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసి రాజకీయాలలో సరికొత్త అధ్యాయానికి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శ్రీకారం చుట్టారు. గురువారం కోవూరులోని మైథిలీ థియేటర్ సమీపంలోని బాపన కాలువలో పూడిక తీయించి క్లీన్ కోవూరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ప్రొక్లెయిన్‌లు, ఇసుక, గ్రావెల్ కొల్ల గొట్టడానికి వినియోగిస్తే తమ పాలనలో ప్రజోపయోగ కార్యక్రమమైన పూడికతీతకు ఉపయోగిస్తున్నామన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాలలో వచ్చానన్నారు. మురుగునీటి కాలవల్లో నీళ్ళు నిలిచిపోయిన కారణంగా పరిసరాల్లో దుర్గంధం తో పాటు ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో చాలా గ్రామాల్లో మురుగు నీటి కాలువలు పూడిపోయి ఉండటాన్ని స్వయంగా చూశానని, అవసరమైతే పూడికతీతకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ప్రొక్లెయిన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పూడికతో నిండిపోయి మురుగు నీటి పారుదలకు అవరోధం ఉన్న కాలువలలో నాయకులు చొరవ తీసుకొని సిల్ట్ క్లియరెన్స్ చేయించాలని కోరారు. కాలువ కట్టల పక్కన నివాసాలుండే పేదలకు ఇబ్బందులు రాకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అధికారులకు సూచించారు. కాలువ కట్టలపై నివాసాలుండే వారు స్వచ్ఛందంగా నివాసాలు తొలగించుకుంటే వారికి ప్రత్యామ్నాయ ఇంటి స్థలాలు చూపించాలని ఆదేశించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఎక్కడైతే శానిటేషన్ సమస్యలు ఉన్నాయో.. ఆ గ్రామస్తులు వీపీఆర్ ఫౌండేషన్ అందించే ఉచిత ప్రొక్లెయిన్ సేవలు వినియోగించుకొని క్లీన్ కోవూర్ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిపి పార్వతి, ఎంపిటీసీ నాగరాజు, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, టిడిపి మండలాధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, జెట్టి రాజగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు బాలరవి, సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, పలువురు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.





## ప్రజలు అర్థం చేసుకుని కాస్త సమయం ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ నిర్వాహకం వల్ల గాడి తప్పిన పరిపాలనను టిడిపి ప్రభుత్వం వచ్చాక సరిచేస్తున్నామని అయితే ప్రజలు ఇందుకు కాస్త టైం ఇవ్వాలని మంత్రి నారాయణ కోరారు. ఈ క్రమంలో ఇచ్చిన హామీల మేరకు సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతగా పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే పెన్షన్ల పెంపు అని అభివర్ణించారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతినెల 1వ తేదీ తెల్లవారుజాము నుండే రాష్ట్రంలో 68 లక్షల 64 వేల మందికి పెన్షన్లు పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. వృద్ధులకు రూ.3వేల నుండి రూ.4 వేలు, దివ్యాంగులకు 3వేల నుండి 6వేల రూపాయలకు, అత్యధికంగా 15 వేల రూపాయల వరకు పెన్షన్ పెంచి ఇస్తున్నామని చెప్పారు. ఈ విధంగా సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేయడమే కాదు అప్పులు చేసి పెట్టిందని ఘాటుగా విమర్శించారు. దీంతో ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో అప్పులే కనిపిస్తున్నాయని, ప్రభుత్వ భవనాలను సైతం తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన గత ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో ఆదాయ వనరులు పెరగాలని, పారిశ్రామికంగా అభివృద్ధి జరిగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. మున్సిపల్ శాఖలోని ప్రజల కట్టిన పన్నులు డబ్బులన్నిటినీ గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు వాడేశారని మండిపడ్డారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు మురిగిపోయాయన్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు నాయుడు మంత్రులను కేంద్రం నుంచి వచ్చే నిధులు కోసం పరుగులు పెట్టించేవారని తెలియజేశారు. ఆగస్టు మొదటి తారీకు నుండి రాష్ట్రంలో కనీసం 100 అన్నా క్యాంటీన్లు



పునఃప్రారంభిస్తామని చెప్పారు. ఆగస్టు నెలాఖరుకు అంతా 203 అన్నా క్యాంటీన్లను పూర్తిస్థాయిలో పునఃప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వానికి కాస్త టైమ్ ఇవ్వాలని మంత్రి నారాయణ కోరారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టి సమర్థవంతమైన ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటని నిలబెట్టుకునే ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నారాయణ ప్రశంసించారు. అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు

▶ **టీడీపీ మండల కన్వీనర్ పులలుగుంట మధుమోహన్ రెడ్డి**



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం ఫంక్షన్‌లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనని జలదంకి మండలం టీడీపీ కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశానుసారం గురువారం పింఛన పంపిణీ కార్యక్రమంలో మధుమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో టీడీపీ నాయకులు తల్లపనేని మధుసూదన్ నాయుడు, కంచర్ల వినోద్ నాయుడు, కేశవరం పంచాయతీలో గద్దె బ్రహ్మయ్య యాదవ్, అన్నవరం గ్రామంలో పూనూరు భాస్కర్ రెడ్డి, బీకే అగ్రహారంలో వల్లెపు ఏడుకొండలు, మండలంలోని 17 పంచాయతీలలో టీడీపీ నాయకులు ఉదయం 6 గంటల నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక టిడిపి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మొట్టమొదటిసారి పేదవాడి కష్టాన్ని గుర్తి ఎరిగి ఆనాడు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు 70 రూపాయల పెన్షను ప్రవేశపెట్టగా తదనంతరం మారిన ప్రభుత్వాలు 200 రూపాయలకు పరిమితం చేయగా 2014వ సంవత్సరం నారా చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వస్తే అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తానని చేసిన హామీలను అధికారంలోకి వచ్చిన రాగానే మొదటి సంతకం 1000 రూపాయలు పెన్షన్ కి చేయడం జరిగిందన్నారు. ఆ వెయ్యి రూపాయలు కూడా పెన్షన్ దారులకి సరిపోవటం లేదని రెండు వేల రూపాయలు చేసిన ఘనత ఆనాడు ఆయనకే దక్కిందని తెలిపారు. 2024వ సంవత్సరం ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన విధంగా ఇక ప్రతి నెల పెన్షన్ లబ్ధిదారుడికి ఇంటి వద్దనే 4వేల రూపాయలు పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకు వెంకటేశ్వర్లు, పులిగుంట మహేందర్ రెడ్డి, మారుబోయిన నారాయణ, ఏగూరి రఘు, దేవరపల్లి రవి చంద్రారెడ్డి, కూరపాటి దయాకర్ రెడ్డి, ఒంగోలు మదన్, బండ్లమూడి మాల్యాద్రి, పాల్గొన్నారు.

# మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు అవగాహన కార్యక్రమం



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వివిధ పీహెచ్సీలు యూపీహెచ్సీలు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లకు జిల్లా మలేరియా అధికారి ఈ.హుస్సేన్ ఆధ్వర్యంలో గురువారం నెలసరి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ ప్రతినెల అందరూ ల్యాబ్ టెక్నీషియన్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయవలెనని తెలియజేశారన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున జ్వరాలు అధికంగా ప్రభలే అవకాశం ఉంది, కాబట్టి వ్యాధి నిర్ధారణ పరీక్షలను సక్రమంగా చేసి సరియైన ఫలితాలను సకాలంలో వైద్యాధికారులకు అందజేయవలెనని తద్వారా వ్యాధుల యొక్క తీవ్రతను, వ్యాధులను నుండి ప్రజలను రక్షించవచ్చునని తెలియజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తద్వారా ప్రజలను తీవ్ర అనారోగ్య పరిస్థితులు తలెత్తకుండా త్వరితగతిన వ్యాధులు నయం చేయవచ్చునని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్స్ అందరు నూతనంగా వచ్చు ఆవిష్కరణలను తెలుసుకొని వ్యాధులను నిర్ధారించే పరీక్షలలో ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. వారికి సంబంధించిన రికార్డులను సక్రమంగా పొందుపరుస్తూ నిర్ణీత లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల ల్యాబ్ టెక్నీషియన్లు, డిఎంఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకగా కామాక్షమ్మ అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ

▶ **అమ్మ ఆశీసులు ప్రజలందరిపై ఉండాలి : అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో జొన్నవాడ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారికి ఆషాఢ మాస సారె సమర్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు, పూలు, పండ్లతో అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వేద పండితులు పూర్ణ కుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. మేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ ఆలయంలోకి చేరుకున్న ఎమ్మెల్యే.. పవిత్ర ఆషాడ మాస సారెను అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు.. ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. జొన్నవాడ ఆలయంలో పవిత్ర ఆషాఢ మాసం





సందర్భంగా తొలిసారిగా అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈ వేడుకలు మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. వచ్చే సంవత్సరం విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరిగే విధంగా కామాక్షి అమ్మవారి ఆలయంలో కూడా సారె సమర్పణ వేడుకలు నెల రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. అమ్మవారి ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ ఈవో శ్రీనివాసులు రెడ్డి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, బుచ్చిరెడ్డి పాళెం రూరల్ మరియు అర్బన్ టిడిపి మండల అధ్యక్షులు బత్తుల హరి కృష్ణ, ఎంవి శేషయ్య, మండల సీనియర్ నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, మినగల్లు సర్పంచ్ పూజిత, ముఖ్య నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఆవుల వాసు, జెట్టి రాజగోపాల్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు పెంచలయ్య, సుధాకర్‌లతో పాటు బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి పంచాయతీ చెందిన గుర్రం సుబ్బారావునెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో డయాలసిస్ చికిత్స పొందుతున్నాడు కుటుంబ సభ్యుల సమాచారంతో గురువారం పెద్దిరెడ్డిపల్లి గ్రామం నుండి నెల్లూరుకు సచివాలయ ఉద్యోగి కాలే కొండయ్య కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక పింఛన్ మొత్తం పెంచి రూ.10వేల నగదును నెల్లూరులో కిమ్స్ హాస్పిటల్‌లో డయాలసిస్ చికిత్స చేయించుకుంటున్న గుర్రం సుబ్బారావుకు అందజేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తుల అభినందించారు.

## ఉత్తర క్రియలకు హాజరైన ఆనం అరుణమ్మ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ జెసిఎస్ కో-ఆర్డినేటర్ శ్రీ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి తండ్రి క్రీ.శే చెవిరెడ్డి దయాకర్ రెడ్డి ఉత్తర క్రియలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎన్‌డిసిసిబి చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జిల్లా స్థాయి నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**టీడీపీ సీనియర్ నేత ఉత్తరక్రియల్లో పాల్గొన్న**

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల టీడీపీ సీనియర్ నేత కంచర్ల రామానాయుడు ఉత్తర క్రియల కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. జలదంకి మండలం బికే అగ్రహారంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల రామానాయుడు అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బికే అగ్రహారంలోని రామానాయుడు నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల విజయ భాస్కర్, కాకర్ల వెంకట్, మాజీ వైస్ ఎంపీపీ తల్లపనేని మధుసూదన్ నాయుడు, రాజ్ కుమార్ చౌదరి, టిడిపి మాజీ మండల కన్వీనర్ చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, కంచర్ల మురళి నాయుడు, స్వర్ణ కొండపు నాయుడు, లింగంగుంట కృష్ణయ్య, మండలంలోని టిడిపి నాయకులు పాల్గొని రామానాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు.

## పొర్లుకట్ట రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని పొర్లు కట్ట ప్రాంతాన్ని గురువారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గత ఎన్నికల ప్రచారంలో తమ ప్రాంతానికి రోడ్డు కావాలని మంత్రి నారాయణ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో టిడిపి నేతలు, పలువురు అధికారులతో కలిసి పొర్లకట్ట ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. వెంటనే రోడ్డుకు ఎస్టిమేషన్ వేసి త్వరితగతిన రోడ్డును పూర్తి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. దీంతో పొర్లు కట్ట ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి నారాయణ మాట ఇస్తే తప్పరని.. ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటారని ఈ సందర్భంగా ప్రజలు ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో తీవ్ర ఉద్రిక్తత

- ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ పై దాడికి ప్రతి వర్గం ప్రయత్నం
- తోపులాటకు దిగిన ముక్కాల ద్వారకనాథ్, షణ్ముగ రావు వర్గీయులు
- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట ప్రాంతంలో వెలసియున్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. నూతనంగా ఆలయ కమిటీ ఏర్పాటుతో పాటు శాకాంబరి అలంకార విషయంలో ఆర్యవైశ్యుల సంఘాలలో నెలకొన్న వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. గత కొంత కాలంగా ఏర్పడిన రాజకీయ చీలికలతో ఆర్యవైశ్య సంఘాలు రెండుగా విడిపోయాయి. అందులో ఒకటి ముక్కాల ద్వారకానాథ్ వర్గం కాగా, సేగు షణ్ముగరావు వర్గంగా ఏర్పడి, ఆధిపత్య పోరుకు నువ్వా నేనా అంటూ ఢీ అంటే ఢీ అంటున్న ఇరువర్గాలు గురువారం ఒకరిపై ఒకరు కలబడ్డారు. రెండు వర్గాలుగా ఏర్పడి ఆధిపత్యం కోసం పోరాటం చేస్తూ,రాజకీయ బలాలతో ఆర్యవైశ్య సంఘాల మధ్య ఎడతెగని పోరు నెలకొంది. నేడు ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకారం (శాఖాంబరి అలంకారం) చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకులు ముక్కాల ద్వారకా నాథ్ అమ్మవారిని దర్శించుకునేందుకు గురువారం ఆలయానికి వచ్చారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేసేందుకు ముక్కాల ద్వారకనాథ్ వర్గీయులు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం కన్యకా పరమేశ్వరి ఆలయానికి పాలకవర్గంగా ఉన్న సభ్యులు దేవాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసే దానికి లేదని ఖరాకండిగా చెప్పడంతో మొదలైన వివాదం ఇరు వర్గాలు తోపులాట వరకు వెళ్ళింది. అక్కడే ఉన్న 2వ నగర సీఐ బాబీ కలగచేసుకొని వివాదాన్ని పెద్దది కాకుండా అడ్డుకున్నారు. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి అక్కడనుండి పంపించివేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య నెలకొన్న వివాదం చేజారిపోతున్న నేపథ్యంలో పోలీసుల ప్రవేశం చేసి పరిస్థితులను అదుపులోకి తీసుకున్నారు.










## సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పులు వెలువడి సంతోషం : ఎమ్మార్పీఎస్

**కావలి, మేజర్‌న్యూస్ :** ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమం ఫలితం ఎందరో ప్రాణ త్యాగాల ఫలితం గురువారం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువడిందని ఎమ్మార్పీఎస్ కావలి పట్టణ శాఖ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ శ్రేణులు కావలి పట్టణంలోని మెయిన్ రోడ్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాల సంచ పేలుస్తూ ర్యాలీగా బాబు జగజీవన్ రావ్ విగ్రహం వద్దకు వచ్చి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంతోష సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించి ప్రతి ఒక్క ఎస్సీ కులానికి చెందిన వారికి రిజర్వేషన్ల ఫలాలను కడవారికి కూడా అందాలని తీర్పునివ్వడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఎంఆఎఫ్ శ్రీనివాసులు జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, కొప్పర్తి కొండయ్య జిల్లా అధ్యక్షులు గోచిపాత్ర వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ చేవూరి కిరణ్, కావలి పట్టణ నాయకులు మంద మహేష్, జానకి, జిల్లా మహిళా నాయకురాలు తిరుమలేష్, రామ్మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల కమిటీ ఎన్నిక కొరకు నోటిఫికేషన్ విడుదల




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,ఎన్నిక కొరకు గురువారం నాడు ప్రకటన విడుదల చేయడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తెలిపారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రదర్శించిన ఓటర్ల జాబితాలో లోపాలు ఉంటే ఈనెల 5వ తేదీ 1 గంటలోపు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే స్వీకరిస్తామని తదుపరి సాయంకాలం 4 గంటలకు పూర్తిస్థాయి ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. 6 నుంచి 10వ తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు కమిటీ మెంబర్లను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ నుంచి ఒకరు, బీసీ, ఈబీసీ, మైనార్టీ, నుంచి మరొకరిని కచ్చితంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి తరగతిలో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు, ఉండే విధంగా మెంబర్ల ఎంపిక విధానం ఉంటుందని తెలిపారు. ఈనెల 8వ తేదీన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సభ్యుల ఎన్నిక కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లి లేక తండ్రి లేక సంరక్షకుడు ఎవరో ఒకరు మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని తెలిపారు.తదుపరి మధ్యాహ్నం 1 గంటకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎంపిక జరుగుతుందని వీరిలో సైతం ఒక మహిళ, ఒక పురుషుడు, ఉండే విధంగా జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన నూతన పాఠశాల కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ల చేత మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం చేయించి తొలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంధమహోత్సవంకు ఎంపీ ఎమ్మెల్యేలు రాక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో వెలసి ఉన్న శ్రీ శ్రీ హజరత్ ఖ్వాజా షా సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహెబ్ ఖాదరి ఔలియా గంధ మహోత్సవానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్లు పాల్గొంటారని దర్గా కమిటీ చైర్మన్ రోజ్ మన్సూర్ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ గురువారం దర్గా ఆవరణలోవిలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గంధమోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు వేలాదిగా పాల్గొనే హిందూ ముస్లిం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు వారి సౌకర్యం అన్నదానం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్షాషా సికిందర్ లియాకాత్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల గురువారం మండలంలోని 84 ప్రభుత్వ పాఠశాలలు నోటిఫికేషన్లు ఎంఈఓ మధుసూదన్ రావు, ఎంఈఓ-2 శ్రీనివాసులురెడ్డి తదితరులు ప్రకటించారు. ఆయా పాఠశాలలోని నోటీసు బోర్డులలో ఎన్నికల నోటిఫికేషన్లను ఉంచడం జరిగింది. అదేవిధంగా ఆయా పాఠశాలలలో నోటీసు బోర్డులలో ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఈనెల 8వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఇరువురు అధికారులు సంయుక్తంగా తెలిపారు. గుడ్లూరు వారిపాలెం వెంకటాచలం మండలం జిల్లా పరిషత్ స్కూల్లో ఓటర్ల జాబితాలను ప్రధానోపాధ్యాయులు వి.వి రమణయ్య, సిఆర్ఎంటివి నాగభూషణం, తల్లిదండ్రులు తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## మండలంలో 95శాతం పింఛన్ల పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 17 పంచాయితీల్లో 95 శాతం మంది లబ్దిదారులకు పింఛన్లు నగదు అందజేసినట్లు ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ గురువారం తెలిపారు. ఉదయం నుంచే సచివాల సిబ్బంది లబ్దిదారులకు నివాసాలకు వెళ్లి పింఛలను పంపిణీ చేపట్టారన్నారు. మండల టిడిపి కన్వీనర్ బయన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఉదయగిరి కొండయ్య పాలెం జి చెరువు పల్లెలో ఏడుకొండలు ఉదయం నుంచి లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

# ఊరూవాడా పండుగలా పింఛన్ల పంపిణీ




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి నగరపంచాయితీ పరిధిలో పింఛన్లు ఊరూవాడా పండుగలా సోమవారం నిర్వహించారు. కమిషనర్ రమణబాబు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అధికారులు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ.. 1వతేది ఉదయాన్నే ఇంటింటికీ ప్రతి లబ్దిదారుడికి పింఛన్లు అందేలా సచివాలయ సిబ్బందికి ప్రత్యేక సూచనలు సలహాలు ఆదేశించినట్లు తెలిపారు. మొదటి పించన్ తెల్లవారుజామున 4:40నిమిషాలకు అందజేసినట్లు తెలిపారు. మొత్తం 91 మంది సిబ్బంది 3 సూపర్ వైజర్స్‌తో స్థానిక నాయకులు కార్యకర్తలతో కోలాహలంగా పంపిణీ చేశారు. మొదటిగా రోగులకు, వికలాంగులకు పించన్లు పంపిణీ చేశారు. మొదటిరోజునే శతశాతం ఫించన్లు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అనివార్య కారణాల వల్ల ఎవరైనా మిగిలిపోతే రెండోరోజు పంపిణీ చేయునట్లు తెలిపారు. 9 గంటలకు 80శాతం పించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగులు, కుష్ఠు, వైకల్యం ఉన్నవారికి రూ.3వేల నుంచి రూ.6వేలు ఇచ్చామని. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి, డయాలసిస్ ఇదితర కేటగిరిల వారికి రూ.5వేల నుంచి రూ.10వేలు పక్షవాతంతో మంచానికే పరిమితమైన వారికి రూ.5వేల నుంచి ఏకంగా రూ.15వేలు ఇచ్చామన్నారు. అర్బన్‌లో 4809 పింఛన్లు ఉన్నాయని అందుకుగాను 3,31,81000 రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.

# తల్లిపాల వారోత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరణ



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గురువారం తల్లిపాల వారోత్సవాల గోడ పత్రికలను డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య సంబంధిత విభాగం సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ డాక్టర్ డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ.. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి తల్లి తన బిడ్డలకు జన్మనిచ్చిన అరగంట లోపు నుండి పాలు ఇవ్వాలని, బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లి విధిగా బిడ్డకు పాలు ఇవ్వాలని, తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అని, తల్లిపాల ప్రాముఖ్యతను క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలని డి ఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్ వల్లి, డాక్టర్ ఉమామహేశ్వరి, బి.శ్రీనివాసరావు, కె.కనకరత్నమ్మ, కే.రమేష్, జి.మంజుల, ఏఎస్‌ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదగా గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో మండలంలోని పొట్టెంపాడు, దువ్వూరు వారి పాలెం, వల్లూరు,డమ్మాయ పాలెం గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చేపట్టారు. ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి పింఛన్లు పంపిణీ చేసి మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక మొత్తంలో సామాజిక పింఛన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన చాలా బాగుంది అన్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారం కోల్పోయినప్పటికీ ఇంకా టిడిపి నాయకుల పై దాడులు చేస్తున్నారని ఇది తగదు అన్నారు. వైసిపి పరిపాలనలో నియోజకవర్గంలో జరిగిన ఇరిగేషన్ పనుల అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ పై రాపిడ్ సర్వే



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో ప్రజాపంపిణీ పై ఆత్మకూర్ సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ ఎండి అజ్జుల్ల్ ఖాన్, గురువారం రాపిడ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ పై నూతనంగా పలు మార్పులు చేర్పులలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ షాప్ పంపిణీ తూకంలో తేడాలపై కూడా ప్రజా అభిప్రాయ సేకరణ చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆత్మకూరు గోదాము నుండి రేషన్ షాపులకు, తరలించే పీడీఎస్ బియ్యం బస్తాలలో తూకంలో తేడాలు ఉన్నట్టు మా దృష్టికి వచ్చాయని వాటిని కూడా పరిశీలిస్తానని ఈ సందర్భంగా సివిఎస్ డిటి తెలిపారు. అలాగే రేషన్ డీలర్ల నుండి కూడా ఆత్మకూర్ గోదాం సివిఎస్‌డిటి పై పలు ఆరోపణలు వచ్చినట్లు సందర్భంగా తెలిపారు.

## నాయకుల సహకారంతో ముళ్లపోదలు తొలగింపు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఉమామహేశ్వరపురా పురం పంచాయితీ వాసి గట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో కలిసి తిప్ప నుంచి జువ్వలదిన్నె రోడ్డు నుండి ఉమామహేశ్వరపురం గ్రామం వెళ్ళు మార్గంలో రోడ్డు కు ఇరువైపులా దట్టంగా ముళ్ళ చెట్లు పెరిగి వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండటంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సొంత నిధులతో జెసిబి సాయంతో ముళ్ళ చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు హర్షణీయం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ విషయంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణ సమర్ధనీయమని తెలియజేయడంతో బోగోలు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలు వేసి అలాగే మా మాదిగల ఆశా జ్యోతి మంద కృష్ణమాదిగ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక అయినవంటి ఎస్సీ వర్గీకరణ హక్కు రాష్ట్రాలకు ఉంది అని తెలియ జేయడం శుభ పరిమాణమన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం అధ్యక్షుడు నవీన్, జయరాజు, బుద్ధయ్య, రాధయ్య, రమణయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్మశాన స్థలం కేటాయించాలని వినతి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గిరిజనులకు స్మశాన స్థలం కేటాయించాలని సిపిఎం పార్టీ నాయకులు గురువారం డిప్యూటీ తాసిల్దార్ గిరీష్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో 80 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాలనీవాసులు మరణిస్తే గతంలో వారిని అటవీ ప్రాంతంలో ఖననం చేసేవారని,ఆ శాఖ తిరస్కరణతో ప్రస్తుతం వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాలకు స్మశాన వాటిక ఉందని వారికి కూడా స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య, కార్యదర్శి అన్వర్ భాష, గిరిజన నాయకుడు నాగులేటి వెంకటేష్, పార్టీ మండల సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు శ్రీకన్యకాపరమేశ్వరికి శాకంబరీ అలంకారం

**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆషాడమాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో శాకంబరీగా దర్శనం ఇవ్వనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వాసవి క్లబ్ సభ్యులు తెలిపారు.

# వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్ వేస్ట్ వర్కర్ల పని తీరుపై ప్రశ్నించిన ఎంపీ

**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** దేశంలో వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్, వేస్ట్ వర్కర్ల పని తీరుపై రాజ్యసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ గురువారం ప్రశ్నించారు. ఎంపీ బీద మస్తాన్‌రావు అడిగిన ప్రశ్నకు స్పందించిన కేంద్ర పర్యావరణం అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి కీర్తి వర్దన్ సింగ్ సమాధానం ఇస్తూ 2021–22 సంవత్సరానికి సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన ఘన వ్యర్థాల సగటు పరిమాణం రోజుకు సుమారుగా 1,70,242 టన్నులు కాగా ఇందులో 91,553 టన్నులు శుద్ధి చేయబడుతుందని తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016 ప్రకారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యూహాన్ని సిద్ధం చేసుకొని పని చేస్తాయని తెలిపారు. వ్యర్థాలను తగ్గించడంలో వ్యర్థాల పికర్స్, వేస్ట్ కలెక్టర్లు, రీసైక్లింగ్ పరిశ్రమల యొక్క అనధికారిక రంగం పోషించిన ప్రాథమిక పాత్రలను రాష్ట్ర విధానం, వ్యూహం తప్పనిసరిగా గుర్తించాలని, వ్యర్థపదార్థాల నిర్వహణ వ్యవస్థలో వ్యర్థాలను పికర్స్ లేక అనధికారిక వ్యర్థాలను సేకరించే వారి ఏకీకరణకు సంబంధించి విస్తృత మార్గదర్శకాలను ఏర్పరుచుకోవాలని తెలిపారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యొక్క ఆపరేటర్లు ఘన వ్యర్థాలను నిర్వహించే కార్మికులందరికీ యూనిఫామ్, ఫ్లోరోసెంట్ జాకెట్, హ్యాండ్ గ్లౌజ్, రెయిన్ కోట్లు, తగిన పాదరక్షలు, మాస్కులతో సహా వ్యక్తిగత రక్షణ పరికరాలను అందించాలని స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వబడిందని పర్యావరణం అటవీ, వాతావరణ మార్పుల కేంద్ర మంత్రి కీర్తి వర్దన్ సింగ్ తెలిపారు.



## మండల వ్యాప్తంగా ఫించన్ల పంపిణీ : ఎంపీడీఓ



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం కలిగిరి గ్రామాలలో జరిగిన పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు మండల టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు పెన్షన్ల పంపిణీ పాల్గొనడం జరిగిందని అయన అన్నారు. ఎన్నికల హామీలో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులందరికీ పెంచిన పెన్షను ను అందిస్తున్నారని అన్నారు. పెన్షన్ దారుల ఆనందం చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఒకేసారి పెంచిన పెన్షను అందిస్తామని చెప్పి విడతల వారీగా పెంచారన్నారు. కానీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ఇప్పటికే హామీలు నెరవేర్చేదిశగా ముందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రంగ సుబ్బారాయుడు, పంచాయతీ కార్యదర్శి చెంచు కృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్స్‌ను తిరిగి బడిలో చేర్చాలి..



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచడానికి, డ్రాప్ అవుట్స్ నివారణ కోసం పాఠశాల ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయుడు ఏవి సుధాకర్ విశేషంగా కృషి చేస్తున్నారు. డ్రాప్ అవుట్లను గుర్తించి గురువారం పట్టణంలోని పాముల వీధి, శివాలయం వీధిలోని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలకు రాక పోవడానికి కారణాలు అన్వేషించి వాటికి తగు సత్వర చర్యలు చేపట్టి వారిని తిరిగి పాఠశాలలు చేర్చే విధంగా కృషి చేశారు. పొదలకూరు ఉన్నత పాఠశాల పరిధిలో వచ్చేటువంటి ప్రాథమిక పాఠశాలలన్నీ సందర్శించి ఆయా ప్రధాన ఉపాధ్యాయులతో మాట్లాడి డిఎన్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతిని వివరిస్తూ పాఠశాలలో చేరే విధంగా ప్రోత్సహిస్తున్నారు. డ్రాప్ అవుట్లను తిరిగి బడిలో చేర్చే క్రమంలో భాగంగా ఇంటి వద్ద ఉన్నటువంటి వయోజనుల అక్షరాస్యతను పరిశీలించి వారికి తగు సూచనలు ఇస్తూ అక్షరాస్యత వల్ల కలిగేటువంటి లాభాలు వివరించారు. వారికి సాయంత్రం వేళల్లో అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలలో స్కౌట్ ట్రూప్ ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మెడికల్ క్యాంప్స్, రైతు బజారు పరిశీలన వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్ ఉన్నారు.

## అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలు




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కనపర్తి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటాచలం సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ఆవశ్యకత గురించి వివరించారు. పసితనంలో పిల్లలకు తల్లిపాలు తాగించడం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా పిల్లలు ఆరోగ్యవంతులుగా వుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగ మల్లీశ్వరి, సుజాత, తిరుపతమ్మ, ఆశా వర్కర్ యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో గురువారం ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఎంఆర్పిఎస్ నాయకులు సంబరాలు చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శిబకీరు జాషువా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 1994 జులై 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ ప్రారంభించారన్నారు నాటి నుంచి ఎస్సీ వర్గీకరణ అలుపెరగని పోరాటం చేసామన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు శిరసు వంచి నమస్కరిస్తున్నామన్నారు. ఈ నిర్ణయంతో మాదిగల తోపాటు మాదిగ ఉప కులాలు మాలలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వైసిపి టిడిపి, బిజెపి నాయకులు బెజవాడ బాల గురవయ్య అశోక్ పెంచలయ్య ఇత్తడి రమణయ్య నళ్ళిపోగు నరసింహ ఆవుల రోశయ్య గద్దం రాజా గద్దం హజరత్తయ్య మాభాష తదితరులు పాల్గొన్నారు.




## సుప్రీంకోర్టు తీర్పుపై
## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఏఎస్పేట మండలం అనుమసముద్రం సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. గత 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఏఎస్పేట మండలం అనుమసముద్రం గ్రామ వినాయక సెంటర్ నందు బాణాసంచా కాల్చి సంబరాలు చేపట్టారు. ప్రాణాలైనా అర్పిస్తాం ఏబిసిడిలు వర్గీకరణ సాధిస్తాం అంటూ ఆ రోజుల్లో నినాదం చేసిన ఈ ఎమ్మార్పీఎస్ నాయకులు అది నేడు సార్థకత అయిన సందర్భంగా మాదిగల ఐక్యత వర్ధిల్లాలి ఎమ్మార్పీఎస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాణాసంచా కాల్చి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.హరికృష్ణ, జి.చిన్నయ్య, ఎం.మహేంద్ర, టి.హజరతయ్య, సిహెచ్.దొరసానయ్య, ఎస్.నాగరాజు, శశికుమార్‌లు పాల్గొన్నారు.



## గుంపర్లపాడులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ కుమార్ ఫ్లోరోసిస్ కన్సల్టెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య తల్లులకు గర్భవతులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో జాతీయ, ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరీక్షలు జరిపి వారికి మందులు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి కె.నాగ వినూత, హెచ్‌వీవీ సలోమి, ఎంఎల్‌హెచ్‌పి మంజుల, ఏఎన్ఎం సిహెచ్ శిరీష, ఆరోగ్య సిబ్బంది, పోలీరెడ్డి ఆశ కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రిని సత్కరించిన రచయిత



**నెల్లూరు (కల్చరల్), మేజర్‌న్యూస్ :** రాష్ట్రమున్సిపల్ శాఖ మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణరాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని, నారాయణ అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే నారాయణ అని రచయిత మురళీ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నెల్లూరు లోని మున్సిపల్ కార్పొరేషన్ నందు మంత్రి నారాయణ కలవడం జరిగింది. అనంతరం మురళీమోహన్ రాజు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున మొమెంటో, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం



- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్
- టౌన్ ప్లానింగ్ విభాగంలో సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం
- నెల్లూరులో 76 పెండింగ్ అనుమతుల్లో 57 క్లియర్ చేశాం
- అన్ని అనుమతులు ఉన్న దరఖాస్తులకు తక్షణమే అనుమతి మంజూరు
- అన్ని మున్సిపాలిటీల్లో త్వరలోనే పురసేవ పునఃప్రారంభం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- కార్పొరేషన్‌లో పెండింగ్ భవన నిర్మాణాల దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్
- మంత్రితో కలిసి రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు తమ భవన నిర్మాణాలకు అనుమతులను వేగంగా, సులభతరంగా పొందేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్ భవన నిర్మాణాల దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ, రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జాయింట్ డైరెక్టర్ రాంబాబుతో కలిసి మంత్రి నారాయణ పాల్గొన్నారు. ముందుగా మంత్రి నారాయణకి కార్పొరేషన్ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ భవన నిర్మాణాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి త్వరతగతిన పరిష్కరించాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో టౌన్ ప్లానింగ్‌లో అనేక ఆరోపణలు వచ్చాయని, ఎంతో మంది తనకు ఫిర్యాదులు చేశారని, అందుకోసమే టౌన్ ప్లానింగ్ స్పెషల్ డ్రైవ్‌ని నిర్వహిస్తున్నట్లు ప్రజలకు ఇబ్బందులు లేకుండా టౌన్ ప్లానింగ్‌లో భవన నిర్మాణాల అనుమతులను సులభతరం చేసేలా చర్యలు మొదలుపెట్టామని చెప్పారు. అన్ని అనుమతులు ఉండి నిర్మాణానికి నోచుకోని పెండింగ్ పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. నెల్లూరులో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 76 పెండింగ్ అనుమతుల్లో 57 క్లియర్ చేశామని తెలిపారు. గురువారం ఒక్కరోజే 10 అప్లికేషన్లను పరిష్కరించినట్లు చెప్పారు. ప్రధానంగా అన్ని అనుమతులు ఉండి జాప్యం చేస్తున్న పనులను సత్వమే పరిష్కరిస్తున్నామన్నారు. ఈ డ్రైవ్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారన్నారు. అన్నీ ఫర్‌ఫెట్‌గా ఉంటే ఎన్‌వోసీలు జారీ చేయాలని ఇప్పటికే అధికారులకి ఆదేశించడం జరిగిందన్నారు. ఎంత మేరకు వీలైతే...అన్నింటిని పెండింగ్ వాటిని పూర్తి చేయాలని సూచించారు. నెలకి ఒక్క సారి అయినా డ్రైవ్‌లో పాల్గొంటానని.. మీరొచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవచ్చని చెప్పారు. రాష్ట్రంలోని అనేక మున్సిపాలిటీల్లో ఇలాంటి డ్రైవ్‌లు నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో టౌన్ ప్లానింగ్ పై స్పెషల్ డ్రైవ్ ఉంటుందని, అందులో కూడా పాల్గొంటున్నానన్నారు. టిడ్కో ఇళ్లపై సీఎం దగ్గర రివ్యూ మీటింగ్ ఉందన్నారు. 2014 నుండి 19 వరకు టిడ్కో ఇళ్ల కోసం అప్లయ్ చేసుకున్న వారికందరికి ఇళ్లు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో టీడీఆర్ వ్యవహారంలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. టీడీఆర్ అవకతవకలపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కక్ష సాధింపుతో కాకుండా.. ఎవరైతే తప్పు చేశారో.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సున్నితంగా హెచ్చరించారు. కార్పొరేషన్‌లో సంతకాల ఫోర్జరీ విషయాన్ని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నా దృష్టికి తీసుకొచ్చారన్నారు. అప్పటికప్పుడే ఎస్పీని, అధికారుల్ని ఆదేశించి విచారణ చేపట్టామన్నారు. ఈ విషయంలో ఎవరిని వదిలే ప్రసక్తే లేదని.. ఎంతటి వారికైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. 2014లోనే దేశంలో మొదటి సారి ఆన్ లైన్ వ్యవస్థ తీసుకొచ్చింది టీడీపీ ప్రభుత్వం అని తెలిపారు. టౌన్ ప్లానింగ్‌లో డిపార్ట్మెంటల్ జాప్యం ఉందని, ఇక అటువంటి పరిస్థితి ఉండదన్నారు. త్వరలోనే మున్సిపాలిటీల్లో పురసేవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు టౌన్ ప్లానింగ్ ఆర్‌డి పి.మధు కుమార్, నెల్లూరు సిటీ ప్లానర్ దేవి కుమారి, నుడా విసి బాపిరెడ్డి, అడిషనల్ కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో సంతోషం చూస్తున్నాను..

- ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఫించన్లు పంపిణీ
- ఇళ్లకే వెళ్లి పింఛన్లు అందించిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**కోవూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి నెల 1వ తేదీనే ఇంటికి పింఛను వస్తుండటంతో పేదల కళ్లలో సంతోషం చూస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని గుమళ్లదిబ్బ గ్రామంలో గురువారం ఆమె పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛను అందించారు. ఉదయం 6 గంటల నుంచే పింఛను పంపిణీ జరుగుతుండగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అవ్వాతాతల్ని ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వృద్ధులకు, వితంతువులకు రూ. 4వేల ఫించను, దివ్యాంగులకు 6వేల నగదును అందజేశ మన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే అన్నారు. తాను పెత్తనం చేసే నాయకురాలిని కాదని, సేవకురాలినని అన్నారు. ప్రజలతో మమేకమైతేనే వారి సమస్యలు తెలుస్తాయన్నారు. క్షేత్ర స్థాయిలో తిరిగి తెలుసుకుంటేనే ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయగలుగుతామన్నారు. అనంతరం గుమళ్లదిబ్బలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లి బడిలో వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగా లేదని విద్యార్థులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తెచ్చారు. భోజనం నాణ్యత విషయంలో తగిన ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో కోవూరు టిడిపి మండలాధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, గోపిరెడ్డి, కోవూరు ఎంపీపీ పార్వతి, సర్పంచ్ యాకసిరి విజయ, వేగురు సర్పంచ్ అమరావతి, ఎంపిటిసి నాగరాజు, విమలమ్మ, పాల రవి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయగిరి మండలం లోని 60 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు గురువారం ఆయా పాఠశాలల్లో నోటిఫికేషన్ జారీ చేయడం జరిగినదని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి తెలియజేశారు. పాఠశాల నోటీస్ బోర్డ్ నందు ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు తరగతి వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఎనిమిదో తారీకు ఎన్నిక ఉంటుందని అదే రోజు ఎస్ఎంసీ సభ్యులచే, చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎస్ఎంసీ తొలి సమావేశం జరుగుతుందని ఆయన తెలియజేశారు. 1 నుండి 10 తరగతులవరకు ఈ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి తరగతి నుండి ఒక పురుషుడు ఇద్దరు మహిళలు ఎన్నిక చేయడం జరుగుతుందన్నారు.

## 31వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని 31వ వార్డు నందు గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేస్తున్న 31వ వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్ ప్రతి ఒక్కరికి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఈ సమస్య ఉన్నప్పటికీ మీకు మాకు తెలియజేస్తే కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావలి కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా వెళ్లేందుకు తెలుగుదేశం సిద్ధంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ టిడిపి నాయకులు గంగి నాయుడు, మద్దసాని మల్లికార్జున, టీఎన్ఎస్ఎఫ్ శివ, వర్ధిని భాస్కర్, చల్లా వెంకటేశ్వర్లు, వెంగయ్య, శోభన్, వెల్లంకి వెంకటేశ్వర్లు, గుర్రం సుధాకర్, పద్మ, సుభాషిని, మల్లికార్జున, శ్రీరాములు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాచలం సీఐగా పీ. సుబ్బారావు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం సత్రం మండలం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా పి.సుబ్బారావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గుంటూరు రేంజ్‌లో వీఆర్‌లో ఉన్న సిఐ సుబ్బారావును వెంకటాచలం మండలం సర్కిల్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నూతన సీఐ సుబ్బారావు శుక్రవారం పదవి బాధ్యతలు చేపడతారని ఈ విశ్వసినియా సమాచారం.

**CHANGE OF NAME**

I, SAGILALA BALASUBRAHMANYAM (Old Name) Bearing Passport No. J3432857 resident of D.No. 27-4-355-4, Ramji Nagar, 5th Street. Childrenspark Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **SAGILALA BALASUBRAMANYAM S/o SAGILALA CHITTIBABU** (New Name)

**CHANGE OF NAME**

I, JUTE SINGH PUROHITH S/o HIMATH SINGH (Old Name) resident of D.No. 14-5-12, Sundergiri Vari Street, Mandapala Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **JUTH SINGH S/o HIMATH SINGH** (New Name)

**CHANGE OF NAME**

I, DINESH KUMAR BHAVESH KUMAR JAIN (Old Name) Bearing Passport No. J8359307 resident of D.No. 13-368, 4 th Floor, Padmavath Nivas, Kakarla Vari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **BHAVESH KUMAR JAIN S/o DINESH KUMAR JAIN** (New Name)

**CHANGE OF NAME**

I, JUTE SINGH JASWANTH SINGH S/o JUTE SINGH PUROHITH (Old Name) resident of D.No. 14-5-12, Sundergiri Vari Street, Mandapala Street, Nellore, SPSR Nellore Dt. (A.P) do hereby change my name as **JASWANTH SINGH S/o JUTH SINGH** (New Name)

# ఏఎస్ఐ దేవదానంను సన్మానించిన ఏఎస్పీలు

## కుటుంబంతో సంతోషంగా గడపండి




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీస్ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ దేవదానంను జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాసరావులు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి, పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు. సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఏఎస్ఐ కె.దేవదానం 1990న విధులలో చేరి, సుమారు 34 సంవత్సరాలు సేవలను అందించారని, గతంలో వీరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్‌లలో పనిచేసి, ప్రస్తుతం జలదంకి స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నారనారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ ట్రెజరర్ టి.శ్రీనివాసులు, అసోసియేషన్ ఎడుకేటివ్ మెంబర్ శ్రీనివాసులు రెడ్డి, పదవీ విరమణ పొందుతున్న అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు : మాతంగి కృష్ణ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు, దళితజాతి ముద్దుబిడ్డ వర్ల రామయ్య జన్మదిన సందర్భంగా విజయవాడలో రామయ్య నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామయ్యను శాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దేగ రవి రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరు అఖిల్, ఆలూరు రాజేష్, గురవయ్య దయా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేష్ఠమని, ఎంతో ప్రయోజన కరమని ఆత్మకూరు ఐసీడి ఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐసీడిఎస్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలను సునీలత జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తల్లిపాల ప్రాధాన్యత గురించి గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అవగాహన పెంపొందించి చైతన్య పరచాలని సునీలత సూచించారు. వారం రోజులపాటు తల్లిపాల ప్రాముఖ్యత తెలిపేలా అవగాహనా ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపరవైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవ నారాయణమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, జి.కస్తూరి, పి.విజయలక్ష్మి, పి.రమాదేవి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక



**కావలి, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని గురువారం కావలి ఎమ్మెల్యే పలు వార్డుల్లో తిరిగి అవార్డుల ఇన్‌చార్జ్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి ప్రతి గృహానికి వెళ్లి పెన్షన్ లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వార్డులో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు అలాగే డ్రైన్లు, మంచినీరు, ప్రజలకు అందించడమే టిడిపి యొక్క ముఖ్య ప్రణాళిక ఉద్దేశమని వారు వార్డు ప్రజలతో మాట్లాడారు. అలాగే కావలి పట్టణాన్ని ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అవినీతి లేని పరిపాలన అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ డీఎస్పీ ఎం.వెంకటరమణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ఉపాధ్యక్షులు బాబురావు వార్డులు ఇంచార్జ్ శనంహరి మొగిలి కల్లయ్య, శివాజీ, హజరత్ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డయాలసిస్ రోగికి పింఛన్ అందజేత



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** డయాలసిస్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్న గోవిందమ్మకు బ్రహ్మదేవం గ్రామపంచాయతీ అధికారులు పదివేల రూపాయలు పింఛన్ సొమ్ములను నారాయణ హాస్పిటల్‌కి వెళ్లి బుధవారం అందజేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పింఛన్ సొమ్ములు ఇవ్వడం జరిగిందని గ్రామపంచాయతీ కార్యదర్శి వాసుదేవరావు తెలియజేశారు. ఈ కార్యక్రమం పట్ల బాధితురాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 2024 సంవత్సరానికి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఈనెల 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ప్రతిపాదనను పంపాలని జిల్లా విద్యాశాఖ ఏడి ఆర్ గ్లోరీ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు సెప్టెంబర్ 5న నిర్వహించబో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ అవార్డ్స్-2024 నాకు ప్రతిపాదనలు చేసుకోవాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నుండి ఉత్తర్వులు అందిన మేర ఆమె ప్రకటన విడుదల చేశారు ప్రతిపాదనలు ఉప విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖాధితుల ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యాలయానికి సమర్పించవలెను సమయం దాటి వచ్చిన ప్రతిపాదనను స్వీకరించబడవని ఆమె తెలిపారు మరింత సమాచారం కొరకు www.deo.Nellore.50web.com వెబ్‌సైట్ నందు గమనించగలరని ఆమె సూచించారు.

### కరెంట్ తీగలను అల్లుకున్న చెట్ల కొమ్మలు..

# పొంచి ఉన్న ప్రమాదం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి టౌన్ మంగలి కట్ట జగనన్న కాలనీ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. వర్షాలు విరివిగా కురుస్తుండడంతో కరెంట్ తీగలకు పిచ్చి మొక్కలు, ఇతర మొక్కల ఏపుగా పెరిగి వాటికి తగిలి నిప్పులు చిమ్ముతూ పలుమార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ప్రజలు, కాలనీ వాసులు వివిధ పనుల నిమిత్తం ఆ రహదారి వెంట మొక్కలకు విద్యుత్ సరఫరా అయ్యి ప్రమాదం జరిగే అవకాశాలు లేకపోలేదు. అంతేకాక టెంపుల్ వెనుక వైపు ఉన్న హైటెన్షన్ వైర్లు మనిషిని తాకే ఎత్తులో ఉండటంతో అటువైపు వెళ్లే ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## పొదలకూరు - తిరుపతికి బస్సు ప్రారంభం

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ స్థాపించినప్పటి నుంచి నెల్లూరు నుంచి వయా పొదలకూరు మీద తిరుమల వరకు బస్సు గత ఆరు నెలల వరకు తిరుగుతూ ఉంది. గత ఆరు నెలల నాడు అప్పటి ప్రభుత్వం వారు ఎందువలన ఏ కారణాల చేతనో బస్సు సర్వీస్‌ని ఆపేశారు. ఈ సర్వీసు ఆగినందువలన పొదలకూరు చేజర్ల కలువాయి మండలాల వారికి తిరుమలకు పోయే సౌకర్యం లేకుండా ఉన్నది ఆ విషయము అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినా సమస్య తీరలేదు ప్రభుత్వ మారినవెంటనే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే రాపూరు డిపో మేనేజర్‌తో మాట్లాడి గురువారం నుంచి అనగా 01-08-24వ తేదీ ఉదయం నుంచి బస్సు ఏర్పాటు చేశారు. తిరుపతి వరకు బస్సు ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

తిరుపతి బస్సును పొదలకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు టిఎన్ఎస్ నాయకులు సందీప్ ఆర్టీసీ ఉద్యోగులు కలసి పొదలకూరులో ప్రారంభించారు.

## మండలంలో 95శాతం పింఛన్ల పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని 17 పంచాయితీల్లో 95 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లు నగదు అందజేసినట్లు ఎంపీడీవో దేవరకొండ ఈశ్వరమ్మ గురువారం తెలిపారు. ఉదయం నుంచే సచివాల సిబ్బంది లబ్ధిదారులకు నివాసాలకు వెళ్లి పింఛలను పంపిణీ చేపట్టారన్నారు. మండల టిడిపి కన్వీనర్ బయన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్‌లు ఉదయగిరి కొండయ్య పాలెం జి చెరువు పల్లెలో ఏడుకొండలు ఉదయం నుంచి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

## సౌత్ మోపూర్‌లో పండుగలా ఫించన్ల పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ పముజల ప్రదీప్ గారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్య క్రమం పండగల నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధులకు తిరిగి ఉదయం 6 గంటల నుంచి ప్రతి అవ్వ తాతకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రతి అవ్వ తాత కలలో ఆనందాన్ని గమనించానని వారి జీవనం మానవుడకు ఇది ఎంతో అవసరం పడుతుందని ఒకరి మీద ఆధారపడకుండా వారి జీవన విధానానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా రైతు సంఘ కార్యదర్శి అన్నం సుధాకర్ గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు తుళ్లూరు రామయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి బట్ట కార్తీక్, టీడీపీ గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాలు వార్షికోత్సవాలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తల్లి పాలివ్వడాన్ని మెరుగుపరిచే ప్రయత్నాలను బలోపేతం చేయడానికి తల్లిపాల వారోత్సవాలను ప్రతి ఏడాది ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వ హిస్తారు. ఇందులో భాగంగా 'అంతరాలు లేకుండా అందరికీ తల్లిపాల మద్దతు' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ, సాధికారిత అధికారిణి హేన సుజన్ తెలిపారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిణి కార్యాలయంలో పత్రిక పకటన విడుదల చేసారు. జిల్లా స్థాయిలో ప్రాజెక్టు స్థాయిలో మండల స్థాయిలో అంగనవాడి కేంద్రం పరిధిలో తల్లులు కుటుంబ సభ్యులకు తల్లిపాల వారోత్సవాలు జరిపి పుట్టిన ఒక గంటలోపు తల్లిపాలను అందించడం మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వడం రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించడంతోపాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఇన్‌ఫెక్షన్లు పోషకాహార లోపానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన రక్షణ కవచాన్ని అందించడానికి పిల్లలలో మెదడు అభివృద్ధిని పెంచడానికి 2 సంవత్సరాలు తల్లిపాల పోషణ అవసరమని ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఆగస్టు 1న జిల్లాల్లో ఏకకాలంలో ప్రారంభించిన్నట్లు హేన సుజన్ తెలియజేశారు.